GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 10-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# జోరందుకున్న ప్రచారం



# మనీ మద్యం రెడీ

క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి

పల్లెల్లో ఎన్నికల ప్రచారం మొదలైంది. స్థానిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని అన్ని వార్డులలో ఇప్పటికే తమకు నచ్చిన కార్యకర్తల ఇండ్లలో ఓట్ల కోసం ఇచ్చే డబ్బులు దాచారని సమాచారం. ఎన్నికల ప్రచారం ముగియగానే అర్ధరాత్రి ఓటర్లను కలిసి వారికి మద్యం తో పాటుగా నగదు పంచడానికి ఇప్పటికే సిద్ధం చేసి పెట్టారనీ గ్రామ ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. ఓటరు తమకు ఓటు వేసే విధంగా చేతిలో మద్యం పెట్టీ , ఆయా గ్రామాల ఓటరు డిమాండ్ ను బట్టి నగదు రూ.1000 నుండి రూ.4000 వరకు ఇచ్చేందుకు సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డ్ సభ్యులు కూడా రెడీ అయ్యారని మండల వ్యాప్తంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియాలో గ్రామ అభివృద్ధి చేసే నాయకున్నీ ఎన్నుకోమని పలు రాజకీయ పార్టీల నాయకులు చెబుతున్న కొంతమంది ఓటర్ మహాశయులు మద్యానికి, వారిచ్చే డబ్బుకు ఎదురుచూస్తున్నట్టు సమాచారం. ఎలక్షన్ సమయంలో ప్రతి చిన్న సమావేశంలో మద్యం విందులు ప్రధానంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. మద్దతు దారులు చేజారి పోకుండా అభ్యర్థులు తమ శక్తి అంతా ధార పోసి విందులతో మచ్చిక చేసుకుంటారు. ఎన్నికల సమయంలో మూతబడాల్సిన బెల్ట్ షాపులు మేము లేనిదే ఎన్నికలు ఎలా జరుగుతాయనే దర్జాగా స్వాగతం పలుకుతున్నాయి. బెల్టు దుకాణాల నిర్వహణ పై ఎక్కడ ఆంక్షలు కనిపించడం లేదని అనేక గ్రామాల ప్రజలు బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు. ప్రచారం ముగియగానే డబ్బు, మద్యంతో ఓటర్లను మభ్య పెట్టేందుకు అభ్యర్థులు సిద్ధంమయ్యారని సమాచారం.

- ఎంత ఖర్చు చేసేందుకైనా వెనకాడని అభ్యర్థులు
- డబ్బు, మద్యానికి పెద్దపీట
- ఏర్పాటైన్ మద్యం విందులు, చీకటి ప్రచారంలో అభ్యర్థులు





# ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు కలుగకూడదు

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**ఆదిలాబాద్:** మొదటి విడత గ్రామపంచా యితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమి షనర్ రాణి కుముదిని అధికా రులను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం మొదటి వి డత గ్రామపంచాయితీ ఎన్నిక ల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అబ్జర్వర్లతో రాష్ట్ర ఎ న్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ, జిల్లాల వా రిగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించే సర్పంచ్, వార్డు మెంబర్

# ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన టిప్పర్‌లారీ

**అక్కడికక్కడే మహిళ, ర్యాపిడో బైకిస్ట్ దుర్మరణం సూరారం పీఎస్ పరిధిలో ఘటన**

దుండిగల్, డిసెంబర్ 8: వెనుకనుండి వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ లారీ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. టిప్పర్‌లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ఈ ప్రమదానికి కారణమని పోలీసులు తెలిపారు. ఈ ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం వెంకట్రాంనగర్‌లో నివాసముంటున్న శ్రీకాంత్, కే.జ్యోతి(35) దంపతులు.. చింతల్‌లోని ఓ ప్రైవేట్ షాపింగ్‌మాల్‌లో పనిచేసేవారు. ఏడాదికిందట సూరారం వెంకట్రాంనగర్‌లోని ఓ ఇంటిని కిరాయికి తీసుకుని నివాసముంటున్నారు. ప్రైవేట్ ఉద్యోగం ద్వారా వచ్చే ఆదాయం సరిపోవడం లేదని భావించిన దంపతులు మూడు నెలల క్రితం, దుండిగల్ సర్కిల్ పరిధి, బహదూర్‌పల్లిలోని విల్లాల వద్ద కిరాణషాపు ఏర్పాటు చేసుకుని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో కిరాణషాపును తెలిచేందుకు వెంకట్రాంనగర్‌లోని ఇంటినుండి జ్యోతి ర్యాపిడో బైక్‌ను బుక్‌చేసి, దానిపై బయలు దేరింది. కొద్ది నిమిషాల తర్వాత బైక్ సూరారం జ్యోతిమిల్క్ (హ్యాట్‌సన్) పరిశ్రమ వద్దకు చేరుకోగానే వేగంగా దూసుకొచ్చిన టిప్పర్‌లారీ వెనుకనుండి బలంగా ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న జ్యోతితోపాటు ర్యాపిడోబైకర్ సూరారం కాలనీ, పాండు బస్తీకి చెందిన కొప్పుల సురేందర్‌రెడ్డి(45) రోడ్డుపై పడిపోవడంతో టిప్పర్ లారీ ముందు టైర్లు వారిద్దరిపై నుండి దూసుకెళ్లాయి. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు.

# ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు కలుగకూడదు

స్థానాలు, ఎన్నికల ని ర్వాహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్ని కల సామాగ్రి పంపిణీలో ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఎ న్నికలను పారదర్శకంగా, ప్ర శాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్ర క్రియను పకడ్బందీగా పూర్తిచే యాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెం డు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుం డా చూడాలన్నారు. ఉప స ర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచే యాలన్నారు. ఈ వీడియో కా న్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ, జిల్లాలో మొదటి విడత ఎన్నికల్లో భాగంగా ఆరు మం డలాల్లో, 166 సర్పంచ్, 1392 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్ని కలు జరుగనున్నాయి అని చె ప్పారు. పోలింగ్ సామాగ్రి పం పిణీకి పకడ్బందీ ఏర్పాట్లు పూ ర్తి చేశామని పేర్కొన్నారు. సరి పడినంత మంది సిబ్బందిని ని యమించడంతో పాటు, వారికి శిక్షణ పూర్తి చేశామని తెలిపా రు. ఎన్నికల నిర్వహణకు అ న్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు చెప్పారు. పోలీసు బందోబస్తు తో ఏర్పాటు చేస్తామని పేర్కొ న్నారు. మొదటి విడత ఎన్నిక లను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి చేస్తామని వివరించారు. ఈ వీడియో కా న్ఫరెన్స్ లో ఎస్పీ అఖిల్ మహా జన్, ఎన్నికల సాధారణ పరిశీ లకులు టి.వెంకన్న, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజే శ్వర్, డిపిఓ రమేష్, డిడబ్ల్యు ఓ మిల్కా, డిఎల్పీవో ఫణింద ర్, ఇతర అధికారులు, సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరీ గా సాగిన పంచా యితీ ఎన్నికల ప్రచారం

**ఆదిలాబాద్(క్రైమ్ మిర్రర్):** పంచాయతీ ఎన్నికల మొదటి విడత ప్రచారం ముగిసింది. గత కొన్ని రోజులుగా హోరాహోరీ జరిగిన ఎన్నికల ప్రచారం మంగళవారం సా యంత్రానికి ముగిసింది ఇక ప్ర శాంత వాతావరణంలో ఎన్నిక లు జరగనున్నాయి. ఆదిలా బాద్ జిల్లాలో ఈనెల 11 న(గు రువారం) జరుగనున్న తొలి వి డత గ్రామ పంచాయతీ ఎన్ని కల సందర్భంగా, ఎన్నికల ప్ర చారంపై అధికారులు కీలక ఆ దేశాలు జారీ చేశారు. తొలి వి డత ఎన్నికలు జరిగే ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూ డ, సిరికొండ, ఇచ్చోడ మండ లాల పరిధిలో సాయంత్రం 5:00 గంటల (17:00 %ష్ట్రతీం%) వ రకు మాత్రమే అభ్యర్థులు త మ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు. ఆ తర్వాత బ హిరంగ ప్రచారానికి అనుమతి ఉండదు.

**నిషేధాజ్ఞల అమలు:**

ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ ఐదు మండ లాల్లో నిషేధాజ్ఞలు మంగళ వారం సాయంత్రం 5 గంటల నుండి (సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్) అమలులోకి వస్తాయి. ఐ దుగురు లేదా అంతకంటే ఎ క్కువ మంది గుమి గూడటం నిషేధం. మద్యం దుకాణాలు బంద్: ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ మరి యు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివే యాలని అధికారులు ఆదేశిం చారు.

**పోలింగ్ వివరాలు:**

పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గం టల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడు తుంది.

**ఓట్ల లెక్కింపు:**

పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నా డు) సాయంత్రం ఓట్ల లెక్కిం పు, ఫలితాల వెల్లడి జరుగు తుంది.


# తొలి విడత పోలింగ్ ఏర్పాట్ల ను పరిశీలించిన కలెక్టర్







**(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ఏర్పాట్లను జి ల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళ వారం నార్నూర్ మండలంలో పరిశీలించారు. తడిహత్నూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశా లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శిం చి, సిబ్బంది నియోజకవర్గాల వారీగా చేపట్టిన ఏర్పాట్లు, పో లింగ్ మెటీరియల్ అందుబా టు, భద్రతా చర్యలు, అమలు చేస్తున్న మోడల్ కోడ్ ఆఫ్ కం డక్ట్ సహా పలు అంశాలను ఆ రా తీశారు.తరువాత నార్నూర్ మండల కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రి బ్యూషన్ కేంద్రంను కూడా కలె క్టర్ పరిశీలించారు. పోలింగ్ సి బ్బందికి మెటీరియల్ పంపిణీ విధానం, రవాణా సదుపాయా లు, క్యూలైన్ నిర్వహణ, సహా యక డెస్క్ వ్యవస్థ వంటి అం శాలు సమగ్రంగా పరిశీలిం చారు. పోలింగ్ రోజు ఎటువం టి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉం డాలని సూచించారు.జిల్లాలో ప్రజాస్వామ్య ప్రక్రియను పార దర్శకంగా, శాంతియుతంగా ని ర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికా రులను ఆదేశించారు.ఈ సం దర్శనల్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధి కారి యువరాజ్ మర్మాట్, స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్



| | | | | | |
|---|---|---|---|---|---|
| darsala | UR(W) | Chennur | Gunda Vanaja - Satyanarayana Reddy | [illegible] | OC - Reddy |
| kampet | UR(M/W) | Chennur | | | |

PINNINTI RAGHUNATH REDDY
DCC PRESIDENT, MANCHERIAL

# మంత్రి అండ ఉన్నా వెనకడుగు..

- సర్పంచ్ భరి నుండి వైదొలిగిన అధికారపార్టీ అభ్యర్థి
- ఓటమి భయంతోనే తప్పుకున్నట్లు విమర్శలు

**చెన్నూరు (క్రైమ్ మిర్రర్):** మంత్రి సపోర్ట్ ఉన్నప్పటికీ ఓటమి భయంతో మండలంలోని సుందరశాల గ్రామ అధికారపార్టీ అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకోగా స్థానికంగా చర్చనీయాంశం అయింది. సుందరశాల గ్రామ పంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ జనరల్ మహిళా కాగా, మంత్రి మద్దతు ఆశిస్తూ గుండ రాం గోపాల్ రెడ్డి, గుండ సత్యనారాయణ రెడ్డి, గుండ భాస్కర్ రెడ్డి వంటి అధికారపార్టీ నేతలు వారి సతీమణులను సర్పంచ్ భరిలో నిలిపేందుకు నామినేషన్లు దాఖలు చేశారు. పార్టీ కోసం ఏళ్ల తరబడి అహర్నిశలు కష్టపడి పని చేసిన కార్యకర్తలను కాదని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అనూహ్యంగా ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న గుండ సత్యనారాయణ రెడ్డి సతీమణి గుండ వనజకు మద్దతుగా నిలుస్తున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న సత్యనారాయణ రెడ్డి మంత్రి మద్దతును తిరస్కరిస్తూ ఆయన సతీమణి వనజతో నామినేషన్ విత్ డ్రా చేయించి సర్పంచ్ పోటీ నుండి తప్పుకుంటున్నారు. మంత్రి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించినప్పటికీ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వనజ తన నామినేషన్ ఉపసంహరించుకున్నారని కార్యకర్తలు విమర్శల వర్షం కురిపిస్తూ, నిష్పక్షపాతంగా పార్టీ కోసం కృషి చేస్తున్న మరో వ్యక్తికి మంత్రి మద్ధతుగా నిలవాలని అధికారపార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

# హోరా హోరీ

**మామడ (క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం హోరా.. హోరీగా సాగుతుంది. పల్లె పగ్గాలు చేజిక్కించుకునేందుకు అభ్యర్థులు ఎవరికి వారు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రత్యర్థులను ఓటమిపాలు చేసేందుకు తమదైన శైలిలో కృషి చేస్తున్నారు. సర్పంచ్ నువ్వా.. నేనా అనే విధంగా పోటీ తత్వంతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తుండటంతో పల్లెల్లో రాజకీయ వేడి ఊపందుకుంది.

# ప్రతి ఒక్క ఓటరు పోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,(క్రైమ్ మిర్రర్):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఓటరు తప్పనిసరిగా ఫో టో గుర్తింపు పత్రం చూపాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. మంగళవారం నార్నూర్, గాదిగూడ మండలాల్లో ఎన్నిక ల ఏర్పాట్లకు సంబంధించిన పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికా రులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత నేపథ్యం లో గాదిగూడ మండల పరిష త్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. సి బ్బంది కూర్చొబెట్టే విధానం, ఓటింగ్ సామగ్రి పంపిణీ, భద్ర తా ఏర్పాట్లు వంటి అంశాలను పరిశీలించి, ఎన్నికల ప్రక్రియ లో ఎలాంటి లోపాలు చోటుచే సుకోకుండా సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఓటరు తప్పనిసరిగా ఫోటో గుర్తింపు పత్రం చూపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. %జూ×జ% (ఓటర్ %×ణ%) ఉన్నవారు దానిని చూపాలి. %జూ×జ% లేనివారు క్రింద పేర్కొన్న 18 ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తీసుకువెళ్లాలని అన్నారు.

# తెలంగాణ రాబిన్ హుడ్ కు ఘన నివాళులు అర్పించిన ప్రజాసంఘాల నాయకులు

- పాలమూరు ప్రజల దేవుడు పండుగల సాయన్న ౹- గోపి రజక
- పండుగల సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు కృష్ణ ప్రజలను చైతన్యం చేస్తున్న తీరు అమోఘం

**మహబూబ్నగర్, డిసెంబర్ 09(క్రైమ్ మిర్రర్):** పాలమూరు ప్రజల్లో దేవుడిగా కొలువబడే పండుగల సాయన్న 1860 నుండి 1900 మధ్య కాలంలో జీవించిన బహుజన వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ అని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని వీరన్న పేట్ లో పండుగల సాయన్న సమాధి దగ్గర మంగళవారం ఆయన సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను , నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తీరును స్మరించుకున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న, పండుగల సాయన్న సామాజిక సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్. తదనంతరం గోపి రజక మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో దొరలు, భూస్వాములు, కరణములు, జమీందారులు ప్రజలందరినీ పీడించి, హింసించి దోపిడీ సాగిస్తున్న తరుణంలో వారి అధికారాలను ప్రశ్నించి, ఎదిరించి, బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప బహుజన వీరుడు. కిన్నెర కళాకారులు (దక్కలి కులం వారు)



పండుగల సాయన్న కథాగానం చేస్తూ, సాయన్న జీవిత గాథను, జమీందారుల దుశ్చర్యలను, పేద ప్రజలకు చేసిన సేవలను, ఆకలితో అలమటిస్తున్న ప్రజల ఆకలి తీర్చిన విధానాన్ని నేటికీ వివరిస్తున్న తీరు అమోఘం.ఆయన పేదల కోసం ధనధాన్యాలను పంచి, పెళ్లిళ్లకు సహాయపడి, విద్యకు తోడ్పడి 'తెలంగాణ రాబిన్ హుడ్' గా పేరుపొందిన బహుజన వీరుడని కొనియాడారు.

# గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ భద్రతా

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి ం పాత నేరస్థులు, రౌడీ షీటర్ బైండవర్, కదలికలపై నిఘా
- ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి..ఉల్లంఘిస్తే కేసులు తప్పవు.
- శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలి
- నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తును, ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. జిల్లా పరిధిలో మూడు దశల్లో 869 గ్రామ పంచాయతీల్లో, జరిగే ఎన్నికలకు జిల్లా ఎస్పి పర్యవేక్షణలో, ఒక అడిషనల్ యస్పి, ఆరుగురు డియస్పిలు, 23 మంది సీఐలు 84 మంది ఎస్ఐలతో కలిపి, 1680 మందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా 442 గ్రామపంచాయతీలను, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రతీ పోలింగ్ స్టేషన్ పరిధిలో అదనపు బలగాలతో పాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీ అదనంగా పర్యవేక్షిస్తుందన్నారు. ఎలాంటి ఇబ్బంది లేదా సమస్య తలెత్తినా అక్కడికక్కడే, పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్తులు, రౌడీషీటర్స్ కదలికలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ కార్యాచరణ రూపొందించి, అన్ని కోణాల్లో దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా నేర చరిత్ర కలిగిన గత ఎన్నికల్లో కేసులలో, గొడవల్లో ఉన్న పాత నేరస్తులు, రౌడీ షిటర్లను 1141 మందిని బైండోవర్ చేసి మళ్లీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికలపై నిఘా ఉంచామన్నారు. ఎవరైనా బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున, ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి



లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని, 4 గురు కంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా ఉండకూడదని అన్నారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టె విధంగా ఎవరైనా నగదు, మద్యం, ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే, వెంటనే డయల్ 100 కి సమాచారం అందజేయాలని కోరారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ గా గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

- ఉంగరం గుర్తుకు ఓటు వేయండి
- సర్పంచ్ అభ్యర్థి నేనావత్ భారతి రవీందర్

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్) :** సుందరాపురం గ్రామ సర్పంచ్ గా తనను గెలిపించాలని బీ ఆర్ ఎస్ పార్టీ మద్దతుతో బరిలో దిగిన సర్పంచ్ అభ్యర్థి నేనావత్ భారతి రవీందర్ ఓటర్లను కోరారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి మరోసారి మనకు అవకాశం కల్పించాలన్నారు. సర్పంచ్ గా గెలిస్తే గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని భారతి అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని ఓటర్లను కోరారు.





## ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో సిపిఎం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** వెలిమినేడు లో సర్పంచ్ గా బొంతల చంద్రారెడ్డి గెలుపు, గ్రామ అభివృద్ధికి మలుపు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మంగళవారం నాడు సిపిఎం బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బొంతల చంద్రారెడ్డి మరియు వారి తరుపున పోటీ చేస్తున్న వార్డు మెంబర్ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో వారు పాల్గొని, మాట్లాడారు.రెండు పర్యాయాలు సర్పంచ్ గా,యం పి టి సి మెంబర్ గా పని చేసిన చంద్రారెడ్డి కి ప్రజల అండదండలు ఉన్నాయని అన్నారు. గ్రామ సమస్యల పై పూర్తి అవగాహన ఉండి,అందరి తలలో నాలుక లా ఉన్న చంద్రారెడ్డి గెలుపు ఖాయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను,నెలికంటి నర్సింహా, పంది నరేష్, మామిడి రాములు,అరూరి శంభయ్య, దేశబోయిన నర్సింహా నాతి కిరణ్,మేడి యాదయ్య,ఇంజమూరి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్.డిసెంబర్ 09. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల, మున్సిపల్ ఆధ్వర్యంలో మంగళవారం యుపిఏ చైర్పర్సన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలను లక్కారం క్యాంప్ ఆఫీసులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్లు తినిపించుకొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని కొనియాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యాడ సైదులు గౌడ్, జానీ బాబా, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్, సత్తయ్య, బలయ్య, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పాములపహాడ్ గ్రామం అభివృద్ధి చెందాలంటే ఉంగరం గుర్తుకు ఓటు వేయాల్సిందే - గ్రామ ప్రజలు

- నన్ను నమ్మి ఆశీర్వదించండి...గ్రామాన్ని అబివృద్ధి చేసి చూపిస్తా
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కునుకుంట్ల అంజయ్య
- పాములపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారంలో



**క్రైమ్ మిర్రర్, మాడుగులపల్లి ప్రతినిధి:** గ్రామం అభివృద్ధి పథకంలో దూసుకు వెళ్లాలంటే మాట తప్పని, మడమ తిప్పని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కునుకుంట్ల అంజయ్య ఉంగరం గుర్తు పై ఓటు వేయాలని పలువురు గ్రామ ప్రజలు కోరారు. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని పాములపహాడ్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కునుకుంట్ల అంజయ్య ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పలు కాలనీలలో గడప గడప ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు ఉంగరం అభ్యర్థి అంజయ్య. గ్రామంలోని సమస్యలను, చేయాల్సినటువంటి అభివృద్ధిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. నేను పుట్టి పెరిగిన గడ్డకు రుణం తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలని, గ్రామ అభివృద్ధి కోసం నన్ను ఆశీర్వదించి, ఒక్కసారి అవకాశం ఇవ్వండి, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్నారు.నా యొక్క ఉంగరం గుర్తుపై మీయొక్క అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. చేసే పనిలో పట్టుదల మాటలో విశ్వాసం అభివృద్ధి తన ఆశయం అన్నారు. నేను ఒక వ్యవసాయదారిని గా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కావాలో నాకు తెలుసు అన్నారు. గతంలో నాయకుల లాగా హామీలిచ్చి మర్చిపోయే వ్యక్తిని కాదన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్లుగా బరిలో ఉన్న ప్రతి ఒక్కరికినీ అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామం అభివృద్ధి చెందాలంటే కునుకుంట్ల అంజయ్య గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆయనను అధిక మెజార్టీతో గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి ఆగదు అన్నారు. అంజయ్య గ్రామంలో అందరితో నవ్వుతూ పలకరిస్తూ ఎలాంటి సమస్య ఉన్న మొదటగా వచ్చి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేసే అటువంటి వ్యక్తి అంజయ్య అని కొనియాడారు. గ్రామంలో ఎలాంటి ఘర్షణలకు చోటు ఇవ్వకుండా పార్టీలకతీతంగా పనిచేయగల మనస్తత్వం, వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది అంజయ్యనే అన్నారు. కావున ప్రతి ఒక్కరు గమనించి ఉంగరం గుర్తు పై ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సబ్బు హరికృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు మాంద్ర గిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు...

## ప్రచారంలో ముమ్మరంగా దూసుకెళ్తున్న వార్డు మెంబర్

- వార్డు అభివృద్ధి కోసం గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటెయ్యండి
- సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటేయండి కందిమల్ల గోపాల్ రెడ్డిని గెలిపించండి
- నీర్నెముల 6వ వార్డు అభ్యర్థి ముత్యాల కిషన్



**రామన్నపేట క్రైమ్ మిర్రర్:** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో స్థానిక ఎన్నికల వాతావరణం వేడెక్కింది ఈ తరుణంలో కాంగ్రెస్ 6వ వార్డు అభ్యర్థి ముత్యాల కిషన్ తన గ్యాస్ స్టవ్ గుర్తు మీద ప్రజల అమూల్యమైన ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో ముమ్మరంగా దూసుకు వెళ్తున్నారు. అదేవిదంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా ఎన్నుకుంటే నీర్నెముల గ్రామాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో అభివృద్ధి చేస్తామని పలు హామీలు ఇస్తున్నారు.గ్రామ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.వీరి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చిన్నలు పెద్దలు భారీ జన సందోహం మధ్య ప్రచార హోరు సాగుతుంది.

## నిజాయితీగా ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ఓటర్లు తమ ఓటు హక్కును డబ్బుకు, మద్యానికి,తదితర వసతులకు లోబడకుండా సరైన నాయకులను ఎంచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఓటర్లకు సూచించారు.మంగళవారం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా రెండవ విడత ఎన్నికలు జరగనున్న వలిగొండ మండల కేంద్రంలోగ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వీప్ 2025 ఓటర్అవగాహన మరియు చైతన్య కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు డబ్బులు,మద్యానికి , బిర్యాని ప్యాకెట్ లకు, ఇతర కానుకలకి కాకుండా స్వచంధంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఇటీవల బొమ్మలరామారం మండలంలో ఈ అవగాహన కార్యక్రమం చేపట్టిన తర్వాత జలాల్ పూర్ గ్రామస్తులు స్వచంధంగా వాళ్ళ ఇండ్ల ముందు మద్యానికి,డబ్బులకు ఓటును అమ్ముకొము అని బోర్డులు ఏర్పాటు చేశారనితెలిపారు.మీరు కూడా మండలంలో మీ గ్రామంలో కూడా మా ఓటు ని అమ్ముకోము స్వచ్ఛందంగా ఓటుని వినియోగించుకుంటాం అని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ మార్పు అనేది ఎవరో ఒకరి దగ్గరనుండి అని కాకుండా నా ఇంటి నుండి మొదలు అవ్వాలని అనుకోవాలని తెలిపారు.ఒక మంచి నాయకులను ఎన్నుకుంటే రానున్న 5 సంవత్సరాలలో మీ గ్రామ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని తెలిపారు.గ్రామ ఓటర్లు అవగాహన కార్యక్రమాలకు స్పందించి తమ ఓటును గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేసే నాయకులను ఎంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఎమ్మార్వో దశరథ ఎస్సై యుగేందర్ గౌడ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

- లేమామిడి అభ్యర్థి సులోచన శ్రీనివాస్

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** గ్రామాభివృద్ధి జరగాలంటే కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని లేమామిడి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దిద్దెల సులోచన శ్రీనివాస్ ఓటర్లను కోరారు. మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలోని ఏ సమస్య అయినా ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఓటర్లకు తెలిపారు.

## విద్యావంతులకు పట్టం కట్టండి..

- లేమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి వరూధిని రఘుపతి



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** విద్యావంతులకు అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని లేమామిడి గ్రామ సర్పంచ్ సర్పంచ్ అభ్యర్థి వరూధిని రఘుపతి కోరారు. మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని వరూధిని రఘుపతి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తీర్చడానికి తనను సర్పంచిగా గెలిపించాలని కోరారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుక

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల లో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను పోకల దేవదాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నల్లగొండ ఆధ్వర్యములో చిట్యాల లోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు చేయించి కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి ఉమాశంకర్, ఎస్ కె ఫరీద్,జంపాలా వెంకన్న, జిట్ట రవి,ఇమ్మడి వెంకన్న,చిత్రాగంటి నాగరాజ్,గజ్జెల భాస్కర్, నూనె శ్రీకాంత్,ముప్ప ముత్తిరెడ్డి, అమ్ము రోజు సత్తయ్య, తీగల కిష్టయ్య, సత్తయ్య, లింగయ్య, అఫ్సర్ మరియు మహిళలు పాల్గొన్నారు







# ఆశీర్వదించి దీవించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ సాలెహా**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ మరియు బిజెపి బలపరిచిన అభ్యర్థి మహమ్మద్ సాలెహా యొక్క ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు.గ్రామ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశాను.సీఎం రిలీఫ్ ఫండ్ షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి వృద్ధాప్య పింఛన్లు వితంతువులు వికలాంగుల పింఛన్లు గ్రామంలోని అర్హులైనటువంటి అందరికీ ఇప్పియడం జరిగింది.నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తా నన్ను ఆశీర్వదించి దీవించి మీ యొక్క అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తు పైన వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు.వార్డు మెంబర్లుగా బుంగ ప్రవీణ్ కట్ట బిక్షం ఎల్లంకి మారమ్మ గోళ్ళ వెంకటేష్ మందుల నాగరాజు బుంగ శేఖర్ కొంపెల్లి స్పందన, కాడిగళ్ల యాదయ్య తుర్కపల్లి రేణుక లను మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ వల్లమల్ల కృష్ణ ఓరుగంటి స్వామి మైసొల్ల సత్యం బొడిగే చంద్రశేఖర్ నారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రిక్కల మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దగోని రమేష్ గౌడ్



**చౌటుప్పల్.డిసెంబర్ 09. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం,ఎల్లగిరి గ్రామ పంచాయతీ సర్పంచిగా రిక్కల మహేందర్ రెడ్డి మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎల్లగిరి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ పెద్దగోని రమేష్ గౌడ్ రిక్కల మహేందర్రెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా రిక్కల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సర్పంచ్ గా పోటీ చేయడానికి అవకాశం కల్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే గ్రామ సర్పంచిగా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన చౌటుప్పల్ మండల, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు , ఎల్లగిరి గ్రామ ప్రజలకు, నాయకులకు, మిత్రులకు,ఎల్లగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పెద్దగోని రమేష్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్దే ద్యేయంగా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.

# తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిన కేసీఆర్ దీక్ష : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కెసిఆర్ 2009 నవంబర్ 29న 11 రోజుల ఆమరణ దీక్షతో తెలంగాణ సమాజాన్ని ఏకం చేయడంతో డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన జరిగిందని అందుకు గాను బిఆర్ఎస్ పార్టీ తరఫున విజయ్ దివస్ జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, కేసిఆర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. మీర్పేట్ జిల్లెలగూడ ప్రాంతంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో విజయ దివస్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడినుంచి పాదయాత్రగా చందన చెరువు సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం నిర్వహించి గులాబీ రంగు బెలూన్లను గాల్లోకి వదిలారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర హోదా కోసం కేసీఆర్ చేపట్టిన 11 రోజుల దీక్ష ఫలితంగానే 2009 డిసెంబర్ 9న కేంద్ర హోం మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన చేశారని ఆ చారిత్రాత్మక రోజును తెలంగాణ ప్రజలంతా విజయ దివస్‌గా జరుపుకుంటున్నారని, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి 11రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసిన కేసీఆర్ త్యాగాన్ని కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు అవమానించేలా వ్యాఖ్యలు చేయడం విచారకరమని, కేంద్ర హోం మంత్రి చిదంబరం కేసీఆర్ కి ప్రత్యక్షంగా ఫోన్ చేసి దీక్ష విరమించండి, తెలంగాణ రాష్ట్ర ప్రకటన విడుదల చేయబోతున్నామని చెప్పిన తర్వాతినే దీక్ష విరమించారని, రాష్ట్రాన్ని అస్థిరపరిచే నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కదోవ పట్టించేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామానికి సేవ చేయడమే నా ఆశయం నన్ను ఆశీర్వదించండి

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వంగాల సంతోషిని అశోక్ గౌడ్**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన వంగాల సంతోషిని అశోక్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరచడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు,మా అక్కచెల్లెళ్లకు అన్నదమ్ములకు,నేను నాగారం గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నాను.గ్రామ ప్రజలకి సేవ చేయడమే నా కోరిక నా ఆశయం, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికై కృషి చేస్తూ రాబోవు ఐదు సంవత్సరాలలో మండలంలోనే నాగారం గ్రామాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెట్టాలని కృత నిశ్చయంతో ఉన్నాను.మీ అందరి సహాయసహకారాలు, మీఆశీర్వాదాలు మాపై ఉంచి ఆశీర్వదించి,మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డు మెంబర్లుగా కట్ట కృష్ణ గోళ్ళ ప్రవీణ్ గోళ్ళ సురేష్ పలేర్ల నరసింహ పాలకుర్ల మైసయ్య మామిడ్ల ఉమేశ్వరి అల్లి వెంకటేశం తుర్కపల్లి సుమన్ బీరకాయల శారద లను మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెలిదే నాగేశ్వర్, వంగాల అశోక్ గౌడ్,కోళ్ల యాదయ్య బుంగ ముత్తయ్య తేలు కృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి:చిరుమర్తి లింగయ్య



**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి బైకాని శ్రీశైలం కత్తెర గుర్తుకు ఓటు వేయాలని,గుండ్రంపల్లి గ్రామ టిఆర్ఎస్ అభ్యర్థి బత్తుల లక్ష్మీప్రసన్నా నరసింహ గౌడ్ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని లకు మద్దతుగా మంగళవారం నాడు ఆయా గ్రామాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని చెరుకు సుధాకర్ గౌడ్ తో కలిసి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ హయంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనుల ఆధారంగా ఓటు అడుగుతున్నాము.అవతలి వారు గత రెండేళ్లలో గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి చేశారూ ఎన్ని పనులు పూర్తి చేశారు ప్రజల ముందుకు వచ్చి చెప్పాలి.మేము అధికారంలో ఉన్నప్పుడు కమ్యూనిటీ భవనాలు సి సి రోడ్లు మురుగు కాలువలు విద్యుత్ దీపాలు ఇంకా ఎలా చేపుకుంటే పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయించాం మా అభ్యర్థులను మేము చేసిన అభివృద్ధి పనుల ఆధారంగా మీ ముందుకు పంపిస్తున్నాం.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కూడా తాము చేసిన పనులతో ప్రజల ముందుకు రావాలి అప్పుడు ప్రజలే విజేతలను నిర్ణయిస్తారు.ఎన్నికలు వచ్చినప్పుడే మాత్రమే అభివృద్ధి అంటూ కాంగ్రెస్ హడావుడి చేస్తోంది కాంగ్రెస్ పార్టీ మహిళలను మోసం చేసింది అమ్మాయిలకు స్కూటీలు ఇస్తామని అబద్ధం చెప్పింది లేని హామీలు ఇచ్చేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే.ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య,అరూరీ శ్రీశైలం,రామకృష్ణ రెడ్డి,రత్నం నరసింహ,చెరుకు మధు, తదితరులు పాల్గొన్నారు



# మహిళల సమక్షంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకల సందర్భంగా అరెగూడెం గ్రామంలో మహిళల సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరేగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి రాసమల్ల జానయ్య , కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు మరియు బెల్లి సత్తయ్య దామనురీ అశోక్, కోసనం అశోక్ కొలను అనిత లింగ స్వామి రాసమల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ : పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఉన్న తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత సోనియా గాంధీ కే దక్కిందని, త్యాగానికి మారుపేరు సోనియా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ ఎల్మేటి అమరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ, దిండు శ్రీనివాస్ గౌడ్, క్యారగరి శ్రీధర్, బొల్లపల్లి కుమార్, అమృత నాయుడు, టేకుల సుధాకర్ రెడ్డి, సూర్ణగంటి విజయ్, గిరి ముదిరాజ్, ధనేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో టాలెంట్ హంట్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థుల టాలెంట్ హంట్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విద్యార్థుల ప్రతిభాపాఠవాలు, ప్రారంభ విద్యా ప్రయాణం, అభ్యాస విధానాలతో పాటు వారిలో దాగి ఉన్న అంతర్గత ప్రతిభ ను వెలికి తీసే ప్రయత్నమే ఈ టాలెంట్ హంట్ కావాలాన్నారు. టాలెంట్ హంట్



వల్ల పిల్లలకు మానసిక ఉల్లాసము, సృజనాత్మకత ఆలోచనలకు దారితీస్తాయని అంటూ ప్రస్తావించారు. టాలెంట్ హంట్ యొక్క ఉద్దేశం పిల్లల మానసిక అభివృద్ధిని, అనర్గళంగా ఉచ్చరించడానికి, మాట్లాడడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బండ్లగూడ జాగీర్ సర్కిల్లో ఘనంగా విజయ్ దివస్

**గండిపేట(క్రైం మిర్రర్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బండ్లగూడ జాగిర్ సర్కిల్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బండ్లగూడ మెయిన్ రోడ్ పరమేష్ కేఫ్ చౌరస్తా దగ్గర కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండ్లగూడ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ వి. రాముడు యాదవ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ రథసారథి కేసీఆర్ గారు 11 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఢిల్లీ మెడల్ వంచి తెలంగాణ ప్రకటన వెలువడేలా చేసిన చారిత్రక రోజు డిసెంబర్ 9 అని కెసిఆర్ ఉక్కు సంకల్పం ముందు కేంద్రం తలొగ్గి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించిన రోజు అని వారు అన్నారు. కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చావు నోట్లో తలపెట్టిన సంకల్పానికి, దేశ రాజకీయ వ్యవస్థ దిగివచ్చిన రోజని వారు అన్నారు. 60 ఏళ్లుగా అణగారిన తెలంగాణ భూమి, ఉమ్మడి పాలనలో ఎదురైన అన్యాయం వివక్షకు గురైన ప్రజల ఆవేదన ఇవన్నీ దట్టమైన మేఘాలలో చేరి చివరకు ఒక మహా ఉద్యమ తుపాన్ గా మారాయని వారు అన్నారు. త్రాగునీటి కోసం ఎదురుచూసిన రైతులు కళ్ళముందే పంటలు ఎండిపోతే రైతుల ఆత్మహత్యలు చెరువులు ఎండిపోయి బోర్లు పాతాళానికి దిగిపోయిన దుస్థితి మన కళ్ళ ముందు కదిలేదని, ఉపాధి లేక ఆకలితో పల్లె బస్తీలు అలమటించేవని, ఇవన్నీ తెలంగాణ ప్రాంతం ఎదుర్కొన్న చేదువాస్తవాలని అన్నారు. ఉమ్మడి పాలనలో ప్రాజెక్టులన్నీ ఆంధ్ర వైపు మళ్ళించగా తెలంగాణ రైతు కరువుతో కరెంటు కోతలతో పాము కాట్లతో నిత్య జీవిత పోరాటాలతో



అలమటించినది తెలంగాణ అని వారన్నారు. ఇదే సమయంలో మన నీళ్లు మనకు మన ఉద్యోగాలు మనకే అని తెలంగాణ ప్రజల హృదయాలలో రగిలాయని, ఆ భావానికి రూపం ఇచ్చిన వారు కేసీఆర్ అన్నారు. పల్లెలోనూ పట్టణాలలోనూ గులాబీ జెండాను ఫాతి ఉద్యమాన్ని ప్రజాప్రళయంగా మార్చి తెలంగాణ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధమై అడుగులు వేసిన నేత అన్నారు. దగాపడ్డ నేల విముక్తి కోసం ఉద్యమ సారథి ప్రాణ త్యాగానికి సిద్ధమై తెలంగాణ ఆవిర్భావానికి ఊపిరి పోసిన దీక్ష విజయ్ దివాస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంగాని రవికుమార్,మహిళా అధ్యక్షురాలు శాంతి నాయక్, బిసి సెల్ అధ్యక్షులు పెంటయ్య యాదవ్,కోశాధికారి శాంతి కుమార్, సోషల్ మీడియా ప్రతినిధి మహేష్, 18వ డివిజన్ అధ్యక్షులు చంద్రశేఖర్, ఖలీజ్ ఖాన్ దర్గా అధ్యక్షులు శ్యాముల్, పీరం చెరువు డివిజన్ అధ్యక్షులు ఇంతియాజ్,మైనార్టీ అధ్యక్షులు ఇస్మాయిల్,మైనార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ హాజీ, సీనియర్ నాయకులు రాజ్ కుమార్, మహేందర్, గోవర్ధన్ రెడ్డి, తదితర పాల్గొన్నారు.

# మణికొండలో మారుమోగిన అయ్యప్ప నామస్మరణం

### ఇరుముడి కట్టుకోని శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**గండిపేట(క్రైం మిర్రర్):** అయ్యప్ప నామస్మరణతో మణికొండ ప్రాంతం మంగళవారం మారుమోగింది. మంగళవారం మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ స్వామి, తిరుమల్‌రెడ్డి( 18వ ) పూజను నిర్వహించారు. పి.సునీల్, సురేందర్, సంగం ప్రశాంత్, ఆదర్శ్, సారియా, రేవంత్‌యాదవ్, నితీష్‌యాదవ్, మనోజ్, నిఖిల్‌రాజ్‌లు అకుంఠిత దీక్షతో మండల రోజులు పూజలు నిర్వహించి మణికొండ పాత ఊరు ఆంజనేయ స్వామి ఆలయంలో శరణగోశలతో కూడిన ఇరుమడిదారణ కావించి తత్ పర్యంతరం ల్యాంకో హిల్స్ రహదారిలో గల హనుమంతుని ఆలయంలో



సామూహిక భిక్ష చేసి బయలుదేరు సమయంలో సీతారాం ధూళిపాళ, కుంబగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, సుమనళిని, భారత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ది సిటిజన్స్? కౌన్సిల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రపంచ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం ది సిటిజన్స్? కౌన్సిల్ ఆధ్వర్యంలో అవినీతికి వ్యతిరేకంగా, సమగ్రతతో, న్యాయ పరమైన, పారదర్శక సమాజమును నిర్మించడంలో తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అవినీతిపై యుద్ధం



ప్రకటించడంలో భాగంగా అవినీతికి పాటుబడుతున్న అధికార, అనధికారుల భరతం పడతామని మణికొండ ప్రజానీకానికి తెలియపరుస్తూ, ప్రభుత్వ అధికారుల ఒత్తిడితో కానీ, అనధికార రాజకీయ పరపతి గల నాయకుల ఒత్తిడితో కానీ ప్రజలను జలగలుగా పట్టి పీడిస్తున్న వారు ఎంతటి వారైనా, ఈ సమాచారం తమకు అందిస్తే అధికారుల సహకారంతో కౌన్సిల్ తరపున వారికి వెన్నుదన్నుగా ఉంటూ న్యాయపరమైన చట్టబద్ధతతో కూడిన సహాయ సహకారాలను అందిస్తామని కౌన్సిల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, కుంభగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, మొహమ్మద్ ఆరిఫ్, అందే లక్ష్మణ్‌రావు, దిలీప్ కక్కడ్, రామ్ సుబ్బరెడ్డి, శ్రీధర్, సుమనళిని, దేవిప్రియ, ఉదయ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇంటింట ముమ్మర ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుచ్చాలు

**కోదాడ డిసెంబర్ 09 (క్రైమ్ మిర్రర్ ):** కోదాడ : మండల పరిధిలోని గణపవరం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్, తో పాటు 12 వార్డు మెంబర్ల గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు యుద్ధములో సైనికుల పని చేయాలని కాంగ్రెస్ అభ్యర్థి పెడమర్తి జానమ్మ బుచ్చాలు అన్నారు, మంగళవారం గ్రామంలో పెద్ద ఎత్తున ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి తమను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుచ్చాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేస్తుందని గణపవరం గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్థానని అలాగే గ్రామములో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు గ్రామ ప్రజలు పార్టీలకతీతంగా అమూల్యమైన ఓటు ను ఉంగరం గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థి అయిన నాకు 12 మంది వార్డు మెంబర్లకు ఓటు వేసి అత్యధిక మెజార్టీలో గెలిపిస్తే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కానుకగా ఇద్దామని తెలిపారు ఈ కార్యక్రమంలో



కోదాడ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారామరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగ ప్రసాద్, దేవాలయ మాజీ చైర్మన్ ఇర్ల నారపరెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సయ్యద్ మౌలానా, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దుదియా తండా గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి లావూరి రమాదేవి శ్రీనివాస్

- ప్రతి పేదింటి చెల్లి పెళ్లి కోసం శీనన్న పసుపు కుంకుమ కానుక
- గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం హెల్త్ క్యాంపులు
- ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం

**చిలుకూరు: డిసెంబర్ 09(క్రైమ్ మిర్రర్):** దుదియా తండా గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా విద్యావంతురాలైన యువ మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రావూరి రమాదేవి శ్రీనివాస్ ప్రతి ఇంటింటా గడప గడప ప్రచారంలో మాట్లాడుతూ. మీ అమూల్యమైన మీ విలువైన ఓటు తో సర్పంచిగా విజయం సాధించి గ్రామానికి చేయవలసిన అభివృద్ధి పనులను ముందుగా గ్రామ ప్రజలకు తెలియపరుస్తూ గ్రామ ఆడబిడ్డగా గ్రామ ప్రజలారా మీ అమూల్యమైన ఓటు ను బ్యాట్ గుర్తుపై వేసి గెలిపించి గ్రామ అభివృద్ధికై ప్రజలు తోడ్పాటు కాగలరని మీ గ్రామ ఆడబిడ్డగా విద్యావంతురాలిగా గ్రామ అభివృద్ధికై కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బానోత్ కృష్ణ చైతన్య, మాజీ సర్పంచ్ బానోత్ నందలాల్, మాజీ సర్పంచ్ బానోత్ వాసు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



లావుడియా రామ్ భాస్కర్ , భూక్యా లైలా మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రత్యేక తెలంగాణను ఇచ్చి ప్రజల ఆకాంక్షలను పూర్తి చేసిన గొప్ప నాయకురాలు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.ధనుంజయ్ అన్నారు. తెలంగాణ ప్రధాత, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.ధనుంజయ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.ప్రేమ్‌గౌడ్, భాస శ్రీనివాస్ నేత, బొల్ల శ్రీనివాస్ నేత, బొల్లా వెంకటేష్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, మహేష్‌గౌడ్, సుధాకర్, ఎల్లప్ప, శ్రీనివాస్, భరత్, ఓంప్రకాష్, బండారి యాదగిరి నేత, జగదీష్, సురేష్, అనిల్,యంజాల శేఖర్ నేత, ముక్రం, రాము, లావణ్య, రాధికరెడ్డి, నీలం సునీత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



# మణికొండలో అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమం

**గండిపేట(క్రైం మిర్రర్):** 41 రోజుల పవిత్ర అయ్యప్ప స్వామి దీక్షను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అయ్యప్ప స్వాములు మంగళవారం మణికొండ ఆంజనేయ స్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకోని శబరిమలై యాత్రకు బయలుదేరారు. ఇరుముడి కట్టుకున్న బుద్దోళ్ల శ్రీరాములు గురుస్వామి పూజా విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇరుముడి పూజా కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజల్లో మాజీ వార్డు మెంబర్ రవి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు గంగాధర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వాముల శబరిమలై యాత్ర విజయవంతంగా, శుభకరంగా సాగాలని రామకృష్ణారెడ్డి ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కామారెడ్డి జిల్లా బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కామారెడ్డి జిల్లా బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు కుమ్మరి యాదగిరి మంగళవారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు,కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కుమ్మరి యాదగిరి మాట్లాడుతూ....పిట్లం సర్పంచ్ అభ్యర్థిగా తమ కులస్తుడు అయిన కుమ్మరి శేఖర్ ను ఎన్నుకున్నారని,చదువుకున్న యువకుడు గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ధృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. ఇలాంటి చదువుకున్న యువకులు రాజకీయాల్లోకి రావడం,వారిని కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వడం చాలా సంతోషకరమని అన్నారు. కుమ్మరి శేఖర్ ను పిట్లం సర్పంచ్ గా గెలిపించు కొవలని,కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమీటి చైర్మన్ మనోజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వికేట్ రాంరెడ్డి,ఎన్ఆర్ఎ భస్కార్ రెడ్డి,మాజీ సర్పంచ్ పండరి,తదితరులు పాల్గొన్నారు.





# నరసింహపురం గ్రామపంచాయతీ స్వతంత్ర అభ్యర్థి వేమూరి సత్యనారాయణ



**కోదాడ డిసెంబర్ 09 ( క్రైమ్ మిర్రర్ ):** మునగాల మండలం నరసింహపురం గ్రామపంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా వేమూరి సత్యనారాయణ మీ ముందుకి వస్తున్నాడు. వారి ఫుట్ బాల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి గ్రామపంచాయతీకి పంపిస్తారని, గత 15 సంవత్సరాలుగా వేమూరి సత్యనారాయణ యుక్త వయస్సు నుండి ఇప్పటివరకు గ్రామాభివృద్ధికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ, గ్రామంలో ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ ప్రతి ఒక్కరికి అభయమిస్తూ వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తూ వారి కావలసిన అవసరాలు వనకూరుస్తూ, గ్రామములో మొట్టమొదట గా కడు బీద స్త్రీమూర్తులకు బతుకమ్మ చీరలు పంచి ఇప్పటికీ ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, గ్రామంలో మొట్టమొదటగా డ్రైనేజీ వ్యవస్థను దగ్గరుండి పరిష్కరించిన మహోన్నతమైన వ్యక్తి ఈ వేమూరి సత్యనారాయణ. గ్రామంలో వీధిలైట్లు దగ్గర నుంచి ప్రజలకు కావలసిన ఆర్థిక వనరుల విషయంలో కూడా గ్రామ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ నిత్యం మందుబాటులో ఉండి గ్రామంలో ప్రతి ఒక్క హృదయాల్లో మౌనతమైన స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి ఈ వేమూరి సత్యనారాయణ. కావున మీరందరూ ఆయనను ఆశీర్వదించి వారు కేటాయించిన గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి గ్రామపంచాయతీకి పంపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతారని వారు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రేపూరి బాబు, సంద్ర లింగయ్య, వీరబోయిన లక్ష్మీ వెంకటేశ్వర్లు, వీరబోయిన వీరస్వామి, భారీ లక్ష్మయ్య, చెరువుపల్లి లింగయ్య, అల్లి చిన్న వెంకయ్య, వీరబోయిన శ్రీను, అయినాల వాసు, చెరువుపల్లి నాగేశ్వరరావు, కేశ బోయిన నాగరాజు, కేస బోయిన యాదగిరి, కిన్నెర శ్రీను, హరీష్, మహేష్, మిర్యాల వెంకట్, మరియు గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన నరసింహపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కారంగుల సైదులు



**కోదాడ డిసెంబర్ 09 క్రైమ్ మిర్రర్:** కోదాడ నియోజకవర్గం మునగాల మండలం నరసింహ పురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కారంగుల వెంకట సైదులు కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, గ్రామాభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, మండలంలోని నరసింహపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కారంగుల వెంకట సైదులు నరసింహపురం గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వారు గతంలో ఇంచార్జ్ సర్పంచిగా చేసిన అభివృద్ధి పనులు గ్రామపంచాయతీ భవన నిర్మాణం, వైకుంఠధామం, మిషన్ భగీరథ ట్యాంక్ మరియు పైప్లైన్, గ్రామపంచాయతీ ట్రాక్టర్, ట్రాలి, ట్రక్కు, డంపింగ్ యార్డ్, సెగ్రిగేటింగ్ షెడ్డు, పల్లె ప్రగతి పనులు, నర్సరీ షెడ్డు, ఆకు పాముల ఫ్లైవర్ నుండి కనమరలపూడి లక్ష్మయ్య వాగువరకు బీటీ రోడ్డు, స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం, మరియు సిసి రోడ్ల నిర్మాణం భారీగా జరిగినది. కావున ఇంకా గ్రామాభివృద్ధికి అనేక రకమైన పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నానని వారు కోరుతూ, నాకు కేటాయించిన కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించి గ్రామపంచాయతీకి పంపిస్తారని కోరుచున్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు అంకం శ్రీ నివాస్ నేత

## అనారోగ్యంతో ఉన్న చిన్నారికి 1.5 లక్షలతో ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేశారు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** ప్రార్థించే చేతులకన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న పదానికి నిర్వచనంగా గ్రేటర్ హైదరాబాద్ బండ్లగూడ జాగిర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత నిలిచారు. బండ్లగూడ సర్కిల్ ప్రాంతంలో నివాసముండే మంచు కట్ల శ్రీనివాస్ తన కుమారుడు ని గత కొన్ని నెలల క్రితం వీధి కుక్క కరవడంతో అనారోగ్యంతో మంచానికి పరిమితం అయ్యాడు . తన కుమారుడికి లక్షల రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం చేయించినప్పటికీ చిన్నారి ఇంకా కోలుకోకపోవడంతో. ఆ తండ్రి నెల నెల ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోలేక తన ఇంట్లోనే ఒక గదిలో వైద్యుల సూచనల మేరకు కుమారుడికి వైద్యం అందిస్తున్నాడు. ప్రతినెల ఆ తండ్రికి లక్షల్లో ఖర్చు అవుతుండగా చాలామంది దాతలను సహాయం కోరాడు. అయినా కొంతమంది తమకు తోచినంత సహాయం చేసినప్పటికీ ప్రతినెల ఆక్సిజన్ కాన్సంట్రేటర్ కి వెంటి లెటర్ కు ప్రతినెల వేలల్లో ఖర్చు అవుతుండడంతో దాతల సహాయం కొరకు ఎదురుచూస్తున్న బాధితుడికి. తన వంతు సహాయంగా 1.5 లక్షలతో ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను ఇప్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంకం శ్రీనివాస్ నేత కు చిన్నారి తండ్రి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో గద్దె శంకరయ్య, గాజుల అనంతస్వామి, జక్క దుర్గేష్, రాపోలు అశోక్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధే నా లక్ష్యం సేవ చేయడమే నా జీవిత ఆశయం

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సంక బుడ్డి శ్రీనివాస్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సంక బుడ్డి శ్రీనివాస్ ను బలపరచడం జరిగింది. మీ యొక్క అమూల్యమైన ఓటును లేడీ పర్స్ గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు.గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో నెలకొన్న సమస్యల కోసం అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే నా ఆశయమని అన్నారు. నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా నన్ను ఆశీర్వదించి ఆదరించండి.వార్డు మెంబర్లుగా రాచకొండ నవనీత సంకబుడ్డి నరేందర్ పాక సరిత సంకబుడ్డి ఉమ గోగు మమత కన్నెబోయిన కృష్ణ బలపాక నరసింహలను అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి : కొలను శంకర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర వ్యాప్తంగా జరుగబోతున్న గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికలలో బీజేపీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని బిజెపి రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల అభివృద్ధికి బిజెపి అగ్ర నేత, ప్రధాని నరేంద్ర మోదీ గ్రామాలకు కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని, రైతులకు సహాయ నిధి, ఆరోగ్య శ్రీ ఆయుష్మాన్ భారత్, పేదలకు ఉచిత బియ్యం, రేషన్ కార్డులపై ఇచ్చే సన్న బియ్యంలో కిలోకు 43 రూపాయలు మోదీ ప్రభుత్వం ఇస్తుందని, అంతేకాకుండా రైతు వేదికలు, శ్మశాన వాటికలు నిర్మాణం కూడా కేంద్ర నిధులతోనేనని తెలుపుతూ స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కొలను శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

